క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



పెనుగంచిప్రోలు: స్థానిక మండల వనరుల కేంద్రంలో పెనుగంచిప్రోలు మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) వారి డైరీ, క్యాలెండర్‌ను ఎంఈవో డి.రవీంద్ర గురువారం ఆవిష్కరించారు. స్థానిక ఎస్ఎస్‌పీఎం జెడ్పీ హైస్కూల్‌లో ఇంగ్లీషు టీచర్‌గా పనిచేస్తున్న యూటీఎఫ్ కార్యవర్గ సభ్యురాలు పల్లెం లీల, కుమారుడు పృథ్వీసాయి ఆర్థిక సాయంతో మండలంలోని అన్ని పాఠశాలలకు సీఎల్ లెటర్ ప్యాడ్స్ అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ జిలానీ, ఎస్.సుబ్రమణ్యస్వామి, జిల్లా కార్యదర్శులు డి.దానయ్య, పి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల వితరణ



కొణకంచి(పెనుగంచిప్రోలు): గ్రామంలోని నల్లబోతు రామనాథం జెడ్పీ హైస్కూల్‌కు గురువారం 1978–79 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ.లక్ష విలువ చేసే పరికరాలు అందజేశారు. పాఠశాలకు అవసరమైన కంప్యూటర్, ప్రింటర్ కమ్ స్కానర్, 25 కుర్చీలు, 100 భోజనం ప్లేట్‌లు, కంప్యూటర్ టేబుల్ తదితర రూ.లక్ష విలువగల వస్తువులను పాఠశాల హెచ్‌ఎం ఎం.రమణ సమక్షంలో గురువారం పాఠశాలకు బహూకరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ముల్లంగి నర్సిరెడ్డి, కొణకంచి శంకరరావు, ఎ.కృష్ణారావు, బి.వెంకట్రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం



కంచికచర్ల : ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను అర్హత కలిగిన నిజమైన లబ్ధిదారుల ఎంపికలో వలంటీర్లు ఎంతో కీలకంగా పనిచేస్తున్నారని ఎంపీపీ షేక్ మలక్‌బషీర్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పెండ్యాల గ్రామ సచివాలయం–1లో కొత్తగా నియామకమైన వలంటీర్ సిరాజ్ నిషార్‌కు గురువారం ఆయన నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని వివరించారు. పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా



వీరులపాడు:గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారని ఎంపీటీసీ సభ్యుడు తోట నారాయణరావు పేర్కొన్నారు. మండలంలోని దొడ్డదేవరపాడు గ్రామంలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ఎంఈవో కెనడీతో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని క్రీడాకారులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామనాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

అయోధ్య రామమందిర అక్షింతలతో గ్రామోత్సవం

తిరువూరురూరల్: అయోధ్య రామమందిర ట్రస్టు నుంచి తెచ్చిన అక్షింతలతో తిరువూరు మండలంలోని పలు గ్రామాల్లో గురువారం గ్రామోత్సవం జరిపారు. అక్షింతలను భక్తులు తలపై ఉంచుకుని ఊరేగించారు. ఇంటింటికీ వెళ్లి అక్షింతలను పంపిణీ చేశారు. అక్కపాలెం రామాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఊరేగింపులో పాల్గొన్నారు. వామకుంట్లలోనూ అక్షింతలను ఊరేగించారు.

ఇంటింటికీ అక్షింతల పంపిణీ

గంపలగూడెం: అయోధ్య రాముని పూజిత అక్షింతలు రామభక్తులు, హిందూ సంఘాల ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో గురువారం పంపిణీ చేశారు. అయోధ్యలో ఈ నెల 22వ తేదీన శ్రీరాముని విగ్రహం ప్రాణ ప్రతిష్ట చేయనున్న నేపథ్యంలో శ్రీరాముని ట్రస్ట్ పిలుపు మేరకు అక్షింతల పంపిణీ చేపట్టారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను ఆయా గ్రామాల్లో వైష్ణవ ఆలయాల్లో వృద్ధి పరిచారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి అక్షింతలను పంపిణీ చేశారు.

పేట ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి కృషి

ప్రభుత్వ విప్ ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రిని మునుపెన్నడూ ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేస్తున్నట్లు జగ్గయ్యపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను తెలిపారు. ప్రభుత్వాస్పత్రిలో కోహెన్స్ కంపెనీ వారి సీఎస్సార్ నిధులు రూ.23లక్షలతో చేపట్టిన జనరల్ వార్డు, మూడు ఏసీ బాక్సులతో మార్చురీ, డైనింగ్ హాల్ నిర్మాణం తదితర అభివృద్ధి పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తున్నానన్నారు. పేదలకు మెరుగైన వైద్యసేవలందించేందుకు వైద్యశాలలో మౌలికవసతులు పెంచడంతోపాటు వైద్యుల సంఖ్యను పెంచామన్నారు. గతంలో ఆస్పత్రిలో ముగ్గురు వైద్యులు ఉండగా, నేడు వివిధ విభాగాలకు కలిపి 11 మంది వైద్యులు ఉన్నారని గుర్తుచేశారు. గతంలో ఉన్న 30 పడకల నుంచి 50 పడకలకు పెంచినట్లు తెలిపారు. ఇప్పటికే రూ 3 కోట్లతో ఆస్పత్రిని పునర్నిర్మాణం చేపట్టినట్లు ఆయన వివరించారు. మరో రూ.30లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, ఇన్,అవుట్ గేట్ల నిర్మాణం, రూ.12 లక్షలతో ప్రధాన ద్వారం వద్ద చేపట్టిన మినీ వాటర్ ఫౌంటెయిన్ నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్ సీపీ నాయకులు వసంతరావు, యలమంచి రాజేంద్ర ప్రసాద్, గుంజ లక్ష్మణరావు, నంబూరి రవి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కఠారి హరిబాబు ఉన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ ..

స్థానిక ప్రభుత్వాస్పత్రిలో 6,9వ సచివాలయం పరిధిలోని లబ్ధిదారులకు మంజూరైన ఆరోగ్య శ్రీ కార్డులను ఎమ్మెల్యే సామినేని ఉదయభాను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత నిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ ద్వారా రూ.25లక్షల వరకు ఉచితంగా వైద్యం అందిస్తున్నారని కొనియాడారు. మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, కౌన్సిలర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.



ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ అనంతరం లబ్ధిదారులతో ప్రభుత్వ విప్ ఉదయభాను



వేణు మోహనరావును సత్కరిస్తున్న విప్ సామినేని ఉదయభాను

ఇరుముడి మహోత్సవానికి హాజరు..

పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 23వ వార్డు కౌన్సిలర్ దువ్వల రామకృష్ణ ఇరుముడి మహోత్సవంలో ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పాల్గొని పూజలు చేశారు. మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ గెలుపునకు కృషి చేయాలి

చిల్లకల్లు(జగ్గయ్యపేట): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, గెలుపునకు ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పిలుపునిచ్చారు. స్థానిక సిరి కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన చిల్లకల్లు గ్రామ పార్టీ కార్యాలయాన్ని గురువారం రాత్రి ఆయన ప్రారంభించారు. కార్యక్రమానికి గ్రామ కన్వీనర్ సుంకర వేణుమోహనరావు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ చిల్లకల్లును అన్నిరకాలుగా అభివృద్ధి చేశామన్నారు. ముఖ్యమంత్రిగా మరోసారి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించుకోవడం ద్వారా మరింత అభివృద్ధికి మద్దతు పలకాలని సూచించారు. అనంతరం వేణుమోహనరావును ఘనంగా సత్కరించారు. ముందుగా ఏఎంసీ మాజీ చైర్మన్ ముత్తినేని విజయ శేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జగ్గయ్యపేట మండల కన్వీనర్ మండవ శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ సంపత విజిత, తిరుపతమ్మ అమ్మవారి ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, గ్రామనాయకులు శ్రీనివాసరావు, రామిశెట్టి రామారావు, కటికల ఇజ్రాయిల్, సుంకర ఆంజనేయులు, ముత్తినేని శిరి, రూపన పుల్లయ్య, నాగబాబు, పార్టీ పట్టణ కన్వీనర్ ఆకుల బాజీ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగనన్న చెప్పారు...చేశారు

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

కంచికచర్ల : దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా వైఎస్సార్ పింఛను కానుకగా అవ్వాతాతలకు రూ.3వేలు చొప్పున పింఛను ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు కొనియాడారు. కంచికచర్ల మండల పరిషత్ కార్యాలయంలో పెంచిన పింఛన్ కానుక నగదును గురువారం ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు మాట్లాడుతూ పింఛన్‌ను రూ.2వేల నుంచి రూ.3వేలకు పెంచుతానన్న హామీని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చడం ద్వారా ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటారని మరోసారి రుజువు చేశారన్నారు. గతంలో రాష్ట్ర బడ్జెట్ ఇదేస్థాయిలో ఉన్నా, పేదలకు సంక్షేమ పథకాలను మాత్రం అందించలేదని గుర్తుచేశారు. పింఛన్‌ను సైతం అప్పటివరకు నెలకు రూ.1000 ఇచ్చిన నాటి టీడీపీ పాలకులు 2019 ఎన్నికలకు రెండు నెలల ముందు కేవలం ఎన్నికల జిమ్మిక్కుగా రూ.2వేలు ఇచ్చారన్నారు. ఎన్నికలు రాకపోయి ఉంటే చంద్రబాబు ప్రభుత్వం పింఛన్‌ను పెంచేది కాదన్నారు. చంద్రబాబు, జగన్ పాలనల్లో ఎవరి హయాంలో ప్రజలకు మేలు చేకూరిందనే విషయాన్ని అందరూ గుర్తించాలని కోరారు. అర్హతే ప్రామాణికంగా పింఛన్‌తోపాటు అన్ని ప్రభుత్వ పథకాలను అందిస్తున్న ఘనత తమ వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదేనన్నారు. కంచికర్ల మండలంలో ఇప్పటివరకు 10,628మందికి పింఛన్ అందిస్తుండగా, నూతనంగా 137మందికి పింఛన్లు మంజూరయ్యాయని వివరించారు. ఎంపీపీ షేక్ మలక్‌బషీర్, జడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి, సర్పంచి వేల్పుల సునీత, ఉపసర్పంచి వేమా సురేష్‌బాబు, ఎంపీటీసీ సభ్యులు నన్నపనేని నరసింహారావు, గుగులోతు ఇందిర, మాడుగుల మధుబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ మాడుగుల శంకర్, ఎంపీడీవో కె.శిల్ప, తహసీల్దార్ పీ శంకరబాబు, డీటీ నాగుల్‌మీరా, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



కంచికచర్లలో పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, నాయకులు



చందర్లపాడులో పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

పింఛన్ల కోసం నెలకి రూ.2వేల కోట్లు

చందర్లపాడు(నందిగామ టౌన్): రాష్ట్రంలోని 66.34లక్షల మంది పింఛన్‌దారుల కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రతినెలా సుమారు రూ.2వేల కోట్లను అందిస్తూ అవ్వాతాతలకు అండగా ఉంటోందని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు కొనియాడారు. చందర్లపాడు మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా మంజూరైన పెరిగిన పింఛన్ నగదు రూ.3వేలను గురువారం ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోవడానికి కొద్దినెలల ముందు ఇచ్చిన పింఛన్ నెలకి కేవలం రూ.1000 మాత్రమేనని గుర్తుచేశారు. చంద్రబాబు ఐదేళ్ల పాలనలో 39లక్షల మందికి పింఛన్ అందిస్తే, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో 66.34లక్షల మందికి ఒకొక్కరికి నెలకు రూ. మూడు వేలు అందిస్తుండటం సంక్షేమపాలనకు నిదర్శనమన్నారు. గతంలో మాదిరిగా పింఛన్‌ల కోసం బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద రోజుల తరబడి పడిగాపులు కాసే పనిలేకుండా లబ్ధిదారుల ఇళ్ల వద్దనే ప్రతినెలా ఒకటో తేదీన అందిస్తున్న వైనాన్ని గమనించాలని కోరారు. చందర్లపాడు మండలంలో 10,214 మంది లబ్ధిదారులకు పింఛన్ అందిస్తుండగా, నూతనంగా మరో 125మందికి పింఛన్ మంజూరైందని వివరించారు. దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రికి సాధ్యం కాని రీతిలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద ఎత్తున పింఛన్‌లు అందిస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుడేటి నాగమల్లేశ్వరీ, వైస్ ఎంపీపీ చెన్నవరపు కల్పన, సర్పంచ్ కస్తాల పున్నమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైఎస్ఎన్ ప్రసాద్, బుగ్గినేని సురేష్, శాఖమూరు వెంకట కుమారి, ములకలపల్లి కృష్ణమోహన్, నాయకులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్నకు మెండుగా ప్రజల ఆశీస్సులు

చెవిటికల్లు(కంచికచర్ల): ప్రజాసంక్షేమం కోసం నిరంతరం కృషిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల ఆశీస్సులు మెండుగా ఉన్నాయని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. మండలంలోని చెవిటికల్లులో గురువారం ఆయన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిగడపకు వెళ్లి గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. ప్రతి ఇంటికి రూ.లక్షకు పైగా లబ్ధి చేకూరిందని వివరించారు. అమ్మఒడి, ఆసరా, చేయూత, చేదోడు, రైతు భరోసా, విద్యాకానుక, వసతిదీవెన తదితర పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై ప్రజలు ఎంతో నమ్మకాన్ని చూపిస్తున్నారని, ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు ఆదరిస్తుండటమే ఇందుకు నిదర్శనమని వివరించారు. జడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి, సర్పంచి బుడ్డి విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ వెలగలేటి మాధవి, సొసైటీ అధ్యక్షుడు మంగింశెట్టి పుల్లారావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు బుడ్డి సత్యనారాయణ, నాయకులు వెలగలేటి వాసు, వెలగలేటి బాబు, మార్త శ్రీనివాసరావు, మంగలపూడి సన్నీ, కోటిబాబు, మోహనరావు, కార్యదర్శి మీర్జావలి, వీఆర్వో సునందారాణి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



చెవిటికల్లులో సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు

పేటలో కృతజ్ఞతారాధన వేడుకలు



క్రీస్తు కృతజ్ఞతారాధన వేడుకల్లో పాల్గొన్న పాస్టర్లు, క్రైస్తవులు



ప్రసంగిస్తున్న ప్రభుత్వ విప్ ఉదయభాను

ఆటోనగర్ (జగ్గయ్యపేట అర్బన్): నూతన సంవత్సరం సందర్భంగా పట్టణ సమీపంలోని ఆటోనగర్‌లో అమోద గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి కృతజ్ఞతారాధన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను మాట్లాడుతూ కృతజ్ఞతకు నిలువెత్తు నిర్వచనం పారిశ్రామికవేత్త ఉప్పుతళ్ల కొండలరావు అని కొనియాడారు. పారిశ్రామికవేత్తగా కొండలరావు నిర్మించిన పలు పరిశ్రమల ద్వారా వేలాదిమందికి ఉపాధి కల్పిస్తోందని, భవిష్యత్‌లో మరింత మందికి ఉపాధి కల్పించాలంటూ ఆయనను అభినందించారు. పాస్టర్ పణితి సామ్యూల్ ప్రసంగిస్తూ క్రీస్తుమార్గంలో పయనించే వారికి మేలు కలుగుతుందని వివరించారు. అనంతరం చిన్నారులు, యువకులు ఆలపించిన క్రీస్తు గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆమోద గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ చైర్మన్ కొండలరావు, డైరెక్టర్ బీవీఎస్ఎల్ రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్(చిన్నా), పణితి విజయకుమార్, వీపీ హెచ్‌ఆర్ శ్రీధర్, కౌన్సిలర్లు, నాయకులు, పాస్టర్లు, విశ్వాసులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

నవాబుపేట(పెనుగంచిప్రోలు): తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) వారి శ్రీవారి ట్రస్ట్ ద్వారా ఎస్సీ, ఎస్టీ,, బీసీలు నివసించే ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, టీటీడీ పాలకవర్గ సభ్యుడు సామినేని ఉదయభాను తెలిపారు. శ్రీవాణి ట్రస్ట్ వారి నిధుల రూ.10 లక్షలతో నవాబుపేటలో తలపెట్టిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఉదయభాను మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో ఒక్కో ఆలయానికి రూ.10లక్షలు చొప్పున 32 ఆలయాలకు రూ.3.20 కోట్లు మంజూరు చేయించినట్లు చెప్పారు. ఆలయ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తామని వివరించారు. టీటీడీ ద్వారా ఆలయాల నిర్మాణం, అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్కపూడి గాంధీ, శ్రీతిరుపతమ్మవారి ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, సొసైటీ అధ్యక్షులు గింజుపల్లి రవికుమార్, సచివాలయాల మండల కన్వీనర్ కన్నమాల శామ్యూల్, విశ్వబ్రాహ్మణ సంఘ జిల్లా కార్యదర్శి ఎస్ఎన్ చారి, గ్రామ నాయకులు గింజుపల్లి శ్రీనివాసరావు, మధు, నంబూరు వాసు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కల్యాణ మండపానికి స్థల పరిశీలన

నవాబుపేట(పెనుగంచిప్రోలు): మండలంలోని నవాబుపేట బీసీ కాలనీలో రూ.40లక్షలతో నిర్మించ తలపెట్టిన స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను గురువారం పరిశీలించారు. గ్రామంలోని పింఛన్‌దారులకు పెంచిన పింఛన్ నగదు రూ.3వేలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్యాణ మండపానికి గ్రామానికి చెందిన పార్టీ నాయకులు చింతా నాగేశ్వరరావు స్థలం ఇవ్వడం అభినందనీయమన్నారు. త్వరలోనే కల్యాణ మండప పనులు ప్రారంభిస్తామని చెప్పారు. గ్రామంలోని 400 మందికి ఇళ్లస్థలాలతోపాటు ఇళ్లు కూడా మంజూరు చేసినట్లు వివరించారు. ఎంపీపీ మార్కపూడి గాంధీ, ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, గ్రామ నాయకులు గింజుపల్లి శ్రీనివాసరావు, మధు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



బీసీ నాయకులతో కలిసి స్థలాన్ని పరిశీలిస్తున్న విప్ ఉదయభాను

వేములపల్లి ఓటర్లకు ఈవీఎంలపై అవగాహన

వేములపల్లి(కంచికచర్ల): ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్(ఈవీఎం)లు దోహదపడతాయని వేములపల్లి వీఆర్వో కేవీ రామారావు తెలిపారు. మండలంలోని వేములపల్లిలో ఈవీఎంల పనితీరుపై ఓటర్లకు గురువారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎంలలో ఓట్లను తారుమారు చేయడానికి ఎటువంటి అవకాశం ఉండదని స్పష్టం చేశారు. ఈవీఎంల ద్వారా ఓటు వేసే విధానాన్ని ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచి ఉయ్యూరు అనుమాయమ్మ, ఎంపీటీసీ సభ్యుడు నల్లపు శ్రీనివాసరావు, నాయకులు వెంకటరెడ్డి, మల్లారెడ్డి, ఓటర్లు పాల్గొన్నారు.



ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న వీఆర్వో రామారావు

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

నందిగామ: పట్టణంలో బహుజన సేవా సమితి ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలు పాఠశాలల్లో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సావిత్రీబాయి పూలే చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజ్ , జాషువా కళాపీఠం వ్యవస్థాపకుడు కోట రవీంద్రనాథ్ , విశ్రాంత ఉద్యోగులు కేజెడ్ ఎస్ కుమార్, దేవదాసు, మత్తయ్య , హనుమంతరావు, ఎరగొర్ల రామారావు, దుష్యంత్ , రాజశేఖర్, తంబి తదితరులు పాల్గొన్నారు.



కోలాహలంగా క్రికెట్ పోటీలు

గంపలగూడెం: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా గురువారం గంపలగూడెం మండలంలోని 21 సచివాలయాల్లో క్రికెట్ పోటీలు కోలాహలంగా జరిగాయి. ఈ పోటీల్లో 42 టీములు పాల్గొన్నాయని ఎంఈఓ పి.వి.డి.ఎల్.నరసింహారావు, క్రీడల సమన్వయకర్త గుర్రం గోపాలరావు తెలిపారు.

నందిగామ రెవిన్యూ డివిజన్ పరిథిలో జగ్గయ్యపేట మండలంలోని ధర్మవరప్పాడు తండా గ్రామములోని ఖాళీగా ఉన్న రేషన్ దుకాణాం భర్తీకి నోటిఫికేషన్ విడుదల

నందిగామ రెవిన్యూ డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న జగ్గయ్యపేట మండలములోని ధర్మవరప్పాడు తండా గ్రామములోని చౌక ధరల దుకాణం నెం: 0801050 ను శాశ్వత ప్రాతిపదికన డీలర్లను భర్తీ చేయుటకు నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి వారు నోటిఫికేషన్ విడుదల చేయటమైనది. సదరు నోటిఫికేషన్ ద్వారా సదరు పంచాయతి పరిధిలోని ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఓపెన్ కేటగిరి (General) లో అర్హత గల అభ్యర్థుల వారి దరఖాస్తులను శ్రీయుత రెవిన్యూ డివిజనల్ అధికారి, నందిగామ వారి కార్యాలయము నందు ది: 12.01.2024 వ తేది సాయంత్రం 5.00 గంటల లోపు దాఖలు చేసుకోవలసియున్నది.

సదరు దరఖాస్తుదారులకు ది: 18.01.2024 న ఉదయం 10.30 గంటలకు శ్రీయుత రెవిన్యూ డివిజనల్ అధికారి, నందిగామ వారి కార్యాలయము నందు వ్రాత పరీక్ష నిర్వహించబడునని శ్రీయుత రెవిన్యూ డివిజనల్ అధికారి, నందిగామ వారు తెలిపినారు.

అన్నదాతలకు అండగా నవాబుపేట సొసైటీ

- రూ.17 కోట్ల టర్నోవర్
- డ్వాక్రా గ్రూపులకు భారీగా రుణాలు
- సంఘం ద్వారా మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు

నవాబుపేట(పెనుగంచిప్రోలు): మండలంలోని నవాబుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం రూ.17కోట్ల టర్నోవర్‌తో అభివృద్ధి దిశగా పయనిస్తోంది. ముఖ్యంగా అన్నదాతలకు అన్నిరకాల రుణాలు అందిస్తూ వారికి అండగా ఉంటోంది. 1985లో నిర్మించిన సంఘ భవనం శిథిలావస్థతకు చేరడతో రూ.37.80 లక్షలతో ఇటీవలనే నూతన భవనాన్ని నిర్మించారు. నూతన భవనంలో సకల హంగులు సమకూర్చారు. క్యాష్ కౌంటర్, సంఘ అధ్యక్షులు, సీఈఓ ఛాంబర్‌లు, మీటింగ్ హాల్, లాకర్ సదుపాయం, స్ట్రాంగ్ రూమ్ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఈ భవనాన్ని త్వరలో ప్రారంభించనున్నారు.

డ్వాక్రా సంఘాలకు రూ.కోట్లలో రుణాలు...

సంఘ పరిధిలోని ఒక్కో డ్వాక్రా గ్రూపుకు గరిష్ఠంగా ఇప్పటి వరకు రూ.19లక్షలు వరకు రుణాన్ని మంజూరు చేశారు. సంఘంలో మొత్తం 105 గ్రూపులు ఉండగా, 1052మంది సభ్యులు ఉన్నారు. ఈఏడాది వీరికి రూ.5.80కోట్లను రుణాలుగా అందించారు. రైతునేస్తం కింద ఐదుగురికి రూ.35.11 లక్షలు, దీర్ఘకాలిక రుణాల కింద 106మందికి రూ.4.30కోట్లు, కర్షకమిత్ర పథకంలో భాగంగా 8మందికి రూ.1.15కోట్లు, పంట రుణాలుగా 485 మంది రైతులకు రూ.4.24 కోట్లను అందజేసి వ్యవసాయరంగంతోపాటు డ్వాక్రా గ్రూపుల అభివృద్ధికి సంఘం విశేషంగా సేవలందిస్తోంది.

ధాన్యం కొనుగోళ్లు..

సహకార సంఘం తరుపున మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లు కూడా చేపట్టారు. మార్క్‌ఫెడ్ కింద సబ్ ఏజెన్సీ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నారు. 40 మంది రైతుల నుంచి ఏడాది 236 టన్నులు మొక్కజొన్న కొనుగోలు చేయగా, 170 మంది రైతుల నుంచి రూ.2.02 కోట్ల విలువగల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇలా నవాబుపేట సొసైటీ రైతులు, డ్వాక్రా మహిళల అభ్యున్నతికి తనవంతు సహకారాన్ని అందిస్తోంది.



నవాబుపేట పీఏసీఎస్ నూతన భవనం



డ్వాక్రా మహిళలకు రుణాల చెక్కులు అందజేస్తున్న సంఘ అధ్యక్షుడు రవికుమార్, సొసైటీ సిబ్బంది(ఫైల్)

ప్రతిరైతుకూ పంట రుణం..



సహకార సంఘంలో సభ్యత్వం ఉన్న ప్రతిరైతు, డ్వాక్రా మహిళలకు రుణాలు ఇచ్చాం. వ్యవసాయ, సహకార రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో స్థానిక ఎమ్మెల్యే సామినేని ఉదయభాను సహకారంతో నూతన భవనం నిర్మించుకున్నాం. సంఘ అభివృద్ధిలో కేడీసీసీబీ అధికారులు, పాలక వర్గం, రైతులు, నాయకుల సహకారం ఉంది.

– గింజుపల్లి రవికుమార్, సొసైటీ అధ్యక్షులు

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నందిగామ డివిజన్
79950 92114 (నందిగామ)
99122 20547 (జగ్గయ్యపేట)
Office mail : sakshiads@gmail.com